25.9.1998 శుక్రవారం 12 పేజీలు సంపుటి: 70 సంచిక: 39 విడిప్రతి రూ. 2.00లు Phone: 327354 Regd. No. HNL 18

# జమీన్‌రైతు

సింహపురి ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు
చక్రవర్తి ఫ్యాషన్స్
(జెంట్స్ రెడీమెడ్ షోరూం)
ట్రంక్‌రోడ్డు, నెల్లూరు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

### సిగ్గు విడిచిన ఎమ్మెల్యేలు కలెక్టర్ మీద పడి ఏడుస్తున్నారు!

# దోచుకొంటుంటే చూస్తూ వుండాలట!

నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వై. శ్రీలక్ష్మిని తక్షణం బదలీ చేయాలని జిల్లాలోని కొందరు ఎమ్మెల్యేల తరఫున మంత్రి చంద్రమోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి వద్దకు రాయబారం నడపబోతున్నట్లు తెలిసింది. కలెక్టర్ సంగతేందో తేల్చమని తన దగ్గరకు వచ్చిన ఎమ్మెల్యేలకు ఈ హామీ ఇచ్చాడట ఆయన. జన్మభూమి పథకం క్రింద జిల్లాలో చేపడుతున్న నీటిపారుదల కాలువలు, డ్రెయిన్ల మరమ్మత్తు పనులలో తాము తయారు చేయించిన ఎస్టిమేషన్లకు కోత పెట్టడం కలెక్టర్ చేసిన మహాపరాథంగా భావిస్తున్నారు - తెలుగు ఎమ్మెల్యేలు! రాపూరు, గూడూరు, కోవూరు, ఆత్మకూరు, ఉదయగిరి ఎమ్మెల్యేలు; జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు కలెక్టర్ గారిపై ఇట్లా కారాలు మిరియాలు నూరుతున్నారు. వెంకటగిరి, నెల్లూరు ఎమ్మెల్యేలు ఈ కంపు తమ వంటికి పూసుకోలేదు. వీరిలో ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, బల్లి దుర్గాప్రసాద్‌ల పరిస్థితి మరీ అసహనంగా వుంది. శ్రీనివాసులురెడ్డి గారు దేగపూడి చెరువు రిపేరు కాంట్రాక్టర్ వద్ద 10 శాతం కమీషన్ లెక్కన 4లక్షలా 50వేల రూపాయలు అడ్వాన్సుగా పుచ్చుకున్నారట. కలెక్టర్ గారు ఆ పని ఎస్టిమేషన్‌ను 44 లక్షల నుంచి పన్నెండు లక్షలకు తగ్గించారు. ఆ కాంట్రాక్టరు ఇప్పుడు లబోదిబో మంటున్నాడు. లక్ష్మయ్య నాయుడి గారి పరిధిలో, ఆయన స్వయంగా కాంట్రాక్టు చేపట్టిన పనులలో సగానికి సగంపైన కోత పడిపోయింది. తనకు కలెక్టర్ వల్ల జరిగిన నష్టం ఒక కోటికి పైనేనని ఆయన బాధ పడ్తున్నారు. కోవూరులో నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి పరిస్థితి కక్కలేక మ్రింగలేక అన్నట్లు వుంది. మంత్రి పరసా రత్నం మాత్రం దొంగకు తేలుకుట్టినట్లు గమ్మునే వుండిపోయారు. ఆయన మూడు చెరువులకు ఎస్టిమేషన్లు తయారు చేయిస్తే మూడింటినీ తెగ్గోసేశారు. రెండు కోట్ల దోపిడీకి రంగం సిద్ధమై వుండింది అక్కడ. తన పరిధిలో జరిగిన మూడు చెరువులు, డ్రెయిన పనులను ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి తరఫున ఒక కాంట్రాక్టర్ తన్నుక పోయాడని, బాలిరెడ్డిపాళెం డ్రెయిన్ పనిలో కేవలం పది లక్షలు ఖర్చుపెట్టి 75 లక్షలకు బిల్లు చేయించుకున్నారని; తనకు రావాల్సిన కమీషన్లు వైఎస్‌ఆర్ తన్నుక పోతున్నాడని దుర్గాప్రసాద్ సణుగుతున్నాడట.

వీరందరూ కలిసి మంత్రి చంద్రమోహన్‌రెడ్డి మీద వత్తిడి తెస్తున్నారు. ఎట్లయినా కలెక్టరును వప్పించి ఎస్టిమేషన్ల కోత లేకుండా చేయాలని అడిగారట. కానీ మంత్రి మాట వినే పరిస్థితిలో లేరు - కలెక్టర్ గారు! ఇదిట్లా వుంటే నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ టి. రమేష్‌రెడ్డి ఒక కొత్త సమస్య సృష్టించాడు. నాలుగు సంవత్సరాలో కాంగ్రెస్ వంటి ప్రతిపక్షాలు చేయలేని పనిని, ఒకే ఒక్క వారంలో కలెక్టర్ చేశారని, ఆమె నిర్ణయం వల్ల జిల్లాలోని ఎమ్మెల్యేలు అవినీతి

తరువాయి 7వ పేజీలో

# కుక్కతోక వంటిదే కాంగ్రెస్ నేతల బుద్ధి!

పిసిసి అధ్యక్షుడు డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డిపైన ,మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కులాభిమానం బురద చల్లాడు. రాజకీయ విభేధాలలో తన పైచేయి నిరూపించుకోవడానికి కమ్మ, రెడ్డి కులవిద్వేషం రెచ్చగొట్ట చూస్తున్నాడు. అసలు నాదెండ్ల వంటి విశ్వవిఖ్యాత విద్రోహ సార్వభౌముడ్ని కాంగ్రెస్‌లోకి పిల్చుక రావడమే పెద్ద తప్పు; పార్లమెంట్ అభ్యర్థిత్వానికి టిక్కెట్ ఇవ్వడం ఇంకా పెద్ద పొరపాటు. రాజకీయాలలో కనీసపాటి నైతిక విలువలు, ప్రమాణాలు పాటించని వ్యక్తుల్లో నాదెండ్లకు అగ్రతాంబూల మివ్వాలి. పదవీ దురాశతో, అధికార వ్యామోహంతో ప్రజల చేత ఆయనెన్ని ఛీత్కారాలు పొందిందీ తెలిసిన సంగతే కదా! పార్లమెంటరీ కనకపు సింహాసనం ఎక్కినంత మాత్రాన ఆ వెనుకటి గుణమెట్లా మారుతుంది చెప్పండి?

**నాదెండ్ల ప్రహసనంతో పిసిసి పరువే కాదు, పార్టీ ప్రతిష్టే మంట కలిసి పోయింది!**

రాజశేఖరరెడ్డి ఇటీవల ఖమ్మం పర్యటనకు వెళ్లినప్పుడు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకరరెడ్డి చెప్పినట్టల్లా ఆడాడని, తనను పట్టించుకోలేదని, ఇది కేవలం కులాభిమానంతో జరిగిందని; ఇంకొక ప్రక్క సుధాకరరెడ్డి అనుచరులు తనను చంపడానికి ప్రయత్నించారని ఆరోపించాడు నాదెండ్ల భాస్కరరావు. రాజశేఖరరెడ్డి పెత్తనంలో రాష్ట్ర కాంగ్రెస్‌లో రెడ్డి కులస్తులకు తప్ప, ఇతరులకు అవకాశాలు లభించడం లేదనీ వాపోయాడు నాదెండ్ల.

తరువాయి 7వ పేజీలో

## తెలుగుదేశం దుర్నీతికి సాక్ష్యం రామకృష్ణ హత్య!

సిటీ కేబుల్ మేనేజింగ్ డైరక్టర్ పి. రామకృష్ణను అతడి వ్యాపార ప్రత్యర్థులు దారుణంగా చంపడం వెనుక తెలుగుదేశం పార్టీ ప్రమేయము, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమూ వున్నాయని రుజువైంది. తనకు ప్రాణ ప్రమాదం వుందని, రక్షణ కల్పించమని రామకృష్ణ సాక్షాత్తు ముఖ్యమంత్రినే కోరినా - పట్టించు కోలేదు. జీ-టీవి అధినేత సుభాష్ ఈ విషయమై ఫ్యాక్స్ ద్వారా సిఎంను వ్రాతమూలకంగా అభ్యర్థించినా ప్రభుత్వంలో స్పందన రాలేదు. ఇదిట్లా వుంటే రామకృష్ణను చంపిన కిరాయి హంతకులు తెలుగుదేశానికి చెందిన ఒక మాజీ ఎమ్మెల్యే ముఠా సభ్యులని పోలీసులు అనుమానిస్తున్నారు. వారివద్దకు అంతటి అత్యాధునిక రివాల్వరు ఎట్లా వచ్చిందన్నది అంతు చిక్కని ప్రశ్న.

తరువాయి 7వ పేజీలో

కార్య సాధకులకు విజయం చేకూర్చేదే
ఓం
విజయదశమి
సర్వేజనాః సుఖినోభవంతుః
రుచికరమైన ఎన్నో వంటకాలు, శుచిగా మీ కోసం మీ ఫంక్షన్లకు,
శుభకార్యములకు, మా హోటల్‌లోను మీరు కోరిన ప్రదేశానికి అందించేందుకు
మేమున్నాం ! మీ వెంట !!
మురళీకృష్ణ 70 గ్రూప్
327522
328082
336616
326888
321133 -3 Lines
Fax : 3221137
మద్రాసు బస్టాండ్ సెంటర్, నెల్లూరు.
మురళీకృష్ణ గోపాలయ్య

# నిధులు లేకనే కోత

ఈ నెల 9తేది నుంచి 15తేది వరకు కామన్‌వెల్త్ క్రీడల పేరిట కౌలాలంపూర్, సింగపూర్ దేశాల్లో సరదాయాత్రకు వెళ్లిన ఐదుశాఖల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి - 22తేది నెల్లూరు వచ్చారు. వచ్చిందే

**ఇరిగేషన్ దోపిడిపై సోమిరెడ్డి ఆత్మవంచన**

తడవుగా పత్రికల వారిని పిలిచి గతవారంలో కాంగ్రెస్ నాయకులు చేపట్టిన పాదయాత్రలను, మాజీ ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిని, సర్వేపల్లిలో తన ప్రత్యర్థి సి.వి. శేషారెడ్డిని నోరు నొప్పి పుట్టేదాకా తెగ తిట్టారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు ఇరిగేషన్ పనులకు సంబంధించి తయారు చేయించిన ఎస్టిమేషన్లను కలెక్టర్ తెగకోసిన విషయాన్ని మంత్రి తెలివిగా సమర్థించు కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఇంకా బ్రతికి ఉందనే విషయాన్ని ప్రజలకు చాటాలనే; ఆ పార్టీ నాయకులు పాద యాత్రలు చేశారని; వీటిని వారం రోజుల పాటు నిర్వహించే దమ్ములు లేక కొన్నిచోట్ల మీటింగులతో సరిపెట్టుకొన్నారని; తాము ఎమ్మెల్యేలుగా వున్నప్పుడు సాధించిన విషయాల గూర్చి చెప్పుకోకుండా, ముఖ్యమంత్రిని, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలను దూషించడమేమిటని

తారువ 8వ పేజీలో



జిల్లా ఆర్యవైశ్య సేవా సమితి విద్యార్థి పురస్కార సభలో ఎస్పీ నరసయ్యను సన్మానిస్తున్న వై.వి. శేషయ్య, సి. నారాయణరావు, చీదెళ్ల వెంకటేశ్వర్లు, సేగు రాము, హరనాథబాబు.

# ఈ నెల పామోలిన్ కూడా రూటు మారింది!

జిల్లాలోని రేషన్ షాపుల ద్వారా పామోలిన్‌ను విడుదల చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ పత్రికా ప్రకటనలు విడుదల చేయడం మినహా, వాస్తవానికి పామోలిన్ నూనె ప్రజలకు చేరడమే లేదు. ఆగష్టు నెలలో 2లక్షల18వేల లీటర్ల పామోలిన్ పంపిణీ కాకుండా మాయమై పోగా, సెప్టెంబర్ నెలలోమరో లక్ష లీటర్లు అదనంగా అంటే 3లక్షల 72వేల లీటర్ల పామోలిన్ అదృశ్యమై పోయింది. సెప్టెంబర్ నెలకోటాగా జిల్లాలోని రేషన్ షాపులకు 420 మెట్రిక్ టన్నుల పామోలిన్ విడుదల చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ చంద్రమౌళి 8తేది పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాని 25తేది వచ్చేసినా ఇంత వరకు టౌన్‌లోని ఏ రేషన్ షాపు ద్వారా కూడా ఒక్క లీటరు పామోలిన్ నూనె పంపిణీ చేయలేదు. డీలర్లను ప్రశ్నిస్తే తమ వద్దకు స్టాకు రాలేదని చెబుతున్నారు. నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని పామోలిన్ స్టాక్ పాయింట్‌కు ఈనెలలో ఇప్పటి వరకు 24వేల లీటర్ల పామోలిన్ మాత్రమే వచ్చి చేరినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ స్వల్ప మొత్తాన్ని కొన్ని గ్రామీణ ప్రాంత డీలర్లకు ఇచ్చి, అధికారులు చేతులు దులుపుకున్నారు. తతిమా కోటా నూనె నెల్లూరుకు రాకమునుపే చేతులు మారి పోయిందన్న మాట. ఈ నెలకోటా పామోలిన్

**కలెక్టర్ గారూ! ఇకనైనా పట్టించుకోండి!**

విలువ ప్రభుత్వ రేటు ప్రకారం కోటి 34 లక్షల 64వేల రూపాయలు. బ్లాక్ మార్కెట్‌లో దీని విలువ 2 కోట్ల రూపాయలు. అంటే ఈ చేతుల మార్పిడితో డీలర్లు, అధికార్లు కలిసి 60 లక్షలపైన ఆర్జించా రన్నమాట. అధికారులు ప్రకటిస్తున్నట్లుగా పామోలిన్ కోటా జిల్లాకు నిజంగా వచ్చిందా? లేక మధ్యలోనే దారి మళ్లుతున్నదా? లేక అసలు ప్రభుత్వమే పామోలిన్ విడుదల చేయకుండా ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు చేస్తున్నదా? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత జాయింట్ కలెక్టర్‌కు ఉందను కొంటాము.

## జన్మభూమిలో ఆరోగ్యానికి ప్రాధాన్యత

జిల్లాలో అక్టోబర్ 3తేది నుండి 9 తేది వరకు జరిగే 8వ విడత జన్మభూమిలో వైద్య, ఆరోగ్య, క్షయ, దంత, కంటి చికిత్సలు, ఎయిడ్స్ నివారణ, పచ్చదనం, పరిశుభ్రం కార్యక్రమాలకు ప్రాధాన్యత నివ్వబోతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీలక్ష్మి చెప్పారు. కలెక్టరేట్‌లోని గోల్డన్ జూబ్లీ హాలులో 18తేది ఓఎస్‌డిలు, నోడల్ అధికారులతో సమావేశమై మాట్లాడారావె. ఈసారి జన్మభూమి కార్యక్రమంలో కూడా కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని; జిల్లాలోని ఉదయగిరి, కావలి, కోవూరు, అల్లూరు, బుచ్చి, నెల్లూరు, ఆత్మకూరు, గూడూరు, వాకాడు,

తారువ 8వ పేజీలో

# నెల్లూరుకు సోలార్ శోభ

నెల్లూరు లోని వీధిదీపాలన్నీ సోలార్ సిస్టం (పగలు సూర్యకాంతిని వినియోగించు కొని రాత్రి వెలిగేవి)ద్వారా వెలిగేవిధంగా ఒక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానందరెడ్డి చెప్పారు. 18తేది కాపు వీధిలో ఈ విధంగా పనిచేసే లైట్లకంట్రోల్ పాయింట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మునిసిపల్ కార్యాలయంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన సోలార్ సిస్టం విజయవంతమయ్యింది. ఈ విధానంలో ఎంతో విద్యుత్ ఆదా అవుతుందని చెప్పారు. 1.90లక్షల రూపాయలు వెచ్చించి 20ప్రాంతాల్లో పస్తుతం ఈవిధంగా పని చేసే వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్నాం. భవిష్యత్తులో పట్టణమంతా ఈ పద్ధతి అమలు లోనికి వస్తుందన్నారు. ఇన్‌టెమో కంపెనీ ఏర్పాటు చేస్తున్న ఈ లైట్లు సూర్యాస్తమయం కాగానే వెలిగి, సూర్యోదయం కాగానే ఆరిపోతా యన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌టెమో సిస్టం ఎండి కె.సత్యనారాయణ, ఇన్‌ఛార్జికమీషనర్ కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


## నెల్లూరుసంగతులు

### ఒకరికోసం పనిచేయను!

తాను ఒకరి సంతృప్తి కోసం పనిచేయనని, ఆత్మసంతృప్తి కల్గించే విధంగా విధిని నిర్వహిస్తానని జిల్లా ఎస్పీ సి.వి. నరసయ్య చెప్పుకొన్నారు. జిల్లా ఆర్యవైశ్య సేవా సమితి 19తేది టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థి పురస్కార మహోత్సవానికి

తారువ 8వ పేజీలో


విజయదశమి శుభాకాంక్షలతో
అన్ని మారుతి వాహనములకు
నమ్మకమైన సర్వీసింగ్ కొరకు విచ్చేయండి
పెట్రోలు వెహికల్స్‌కు పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికేట్స్ ఇవ్వబడును.
సోమిరెడ్డి రామమోహన్‌రెడ్డి
మేనేజింగ్ పార్టనర్
MARUTI
మారుతి ఆటో సర్వీస్ స్టేషన్
Maruti Aurhorised Service Station
16/796, శంకర అగ్రహారం, నెల్లూరు 524 001,
ఫోన్స్ : 328501 (O), 335475 (R)



BPL FROST FREE REFRIGERATORS
Bumper Discount
* Wide Range of Sizes
* Attractive Colours
Offer Valid for Limited Period
Authorised Sales & Service Dealer:
BABU ELECTRONICS
TRUNK ROAD, NELLORE, Ph: 324212

చందన శారీ మందిర్
చూడాలని ఉందా ?
విజయదశమి చీరల సందళ్ళు
చూతము రారండి !
మీకోసం దసరా సందర్భముగా ప్రత్యేకముగా ఎంపిక చేయబడిన ఫ్యాన్సీ చీరలు, వర్కు శారీస్, సూటింగ్స్, షర్టింగ్స్, చూడీదార్స్ మరియు ఎన్నో ఎన్నెన్నో రకాలు అత్యంత తక్కువ ధరలకే
చందనలో ఫ్యాన్సీ, సిల్క్ చీరలపై మెరుపు ఆఫర్ ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే
చందన శారీ మందిర్
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూం
ట్రంక్‌రోడ్, నెల్లూరు.
PH: 323420
All Credit Cards are Accepted

# బ్లాకులో రిజర్వేషన్ టిక్కెట్లు!

గూడూరు రైల్వే స్టేషన్ టిక్కెట్ బుకింగ్ కౌంటర్‌లో పనిచేసే సిబ్బంది,బయట వ్యక్తులతో కుమ్మక్కై రిజర్వేషన్ టిక్కెట్లను బ్లాకులో అమ్మి సొమ్ము చేసుకొంటున్నారు. దీనివల్ల 15 రోజుల ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని స్టేషన్‌కు వెళ్లిన వారు కూడా బెర్తులు లేవని వెనుకకు తిరిగి రావలసిన దుస్థితి ఏర్పడుతూంది. ఎప్పుడూ రద్దీగా వుండే రైళ్లలోని టిక్కెట్లను ఇక్కడ సిబ్బంది - బ్రోకర్లు కలిసి బినామీ పేర్లతో ముందుగానే బుక్ చేసేస్తున్నారు. రిజర్వేషన్ కావాలని వచ్చిన వారికి ఫలానా వ్యక్తిని కలిస్తే టిక్కెట్లు దొరుకుతాయని కౌంటర్‌లోని సిబ్బందే సలహాయిస్తున్నారు. సీజను, డిమాండులను బట్టి టిక్కెట్‌పై వంద నుంచి రెండొందల రూపాయలు అదనంగా ఛార్జిచేసి బ్రోకర్లు అమ్ముతున్నారు. లాభంగా వచ్చిన మొత్తంలో కౌంటర్‌లో పనిచేసే సిబ్బంది, బ్రోకర్లు చెరిసగం పంచుకొంటున్నారు. మరో గత్యంతరం లేక బినామీ పేర్ల మీద టిక్కెట్లు తీసుకొన్నవారు గమ్యస్థానం చేరేవరకు బిక్కు బిక్కు మంటూ ప్రయాణం చేయాల్సి వస్తున్నది. గూడూరు స్టేషన్‌లో పనిచేసే సిబ్బందికి ఏళ్ల తరబడి బదిలీలు లేకపోవడం వల్ల రకరకాల వ్యాపారాలు చేస్తూ ఇక్కడే స్థిరపడిపోయారు. టిసిలకు ఈ దొంగ రిజర్వేషన్ టిక్కెట్ల వ్యాపారం చేసే వాళ్లు తమ సంపాదనలో కొంత పర్సెంటేజీ ఇస్తుండడం వల్ల - ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతూంది.

**బరితెగించిన గూడూరు రైల్వే సిబ్బంది**

## డిసిపల్లెపై ఆర్టీసి చిన్నచూపు!

మర్రిపాడు మండలంలో వాణిజ్యపర కార్యకలాపాల కేంద్రమైన డిసి పల్లి గ్రామానికి ఇటు ఆత్మకూరు, అటు ఉదయగిరి డిపోల నుంచి డైరక్ట్‌గా వచ్చి ఆగే ఆర్టీసి బస్సు ఒక్కటి కూడా లేదు. డిసిపల్లెలో పొగాకు వేలం కేంద్రం, సిండికేటు బ్యాంకు, పోలీస్ స్టేషన్, టెలిఫోన్ ఎక్ఛేంజి వంటి సౌకర్యాలు వుండి, డైరెక్ట్‌గా వచ్చి ఆగి, వెళ్లే బస్సు లేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. డిసిపల్లి ప్రక్కనే వున్న ఖాన్‌సాహెబ్ పేట, కొనసముద్రం, బంట్లపల్లె గ్రామస్తులు కాలినడకన ఇక్కడకు వచ్చి, దూర ప్రాంతాలకు వెళ్లను బస్సు లెక్కుతుంటారు. ఏవో కొన్ని బస్సులూ మినహా అన్ని బస్సులు డిసిపల్లెలో ఆపకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల రూట్లన్నీ కలిపి డిసిపల్లెలో కాసేపు ఆగి ప్రయాణించే విధంగా ఒక గ్రామణి బస్సు నడిపితే బాగుంటుంది.

## మర్రిపాడులో బస్ షెల్టర్ నిర్మించండి

మండల కేంద్రమైన మర్రిపాడులో బస్ షెల్టర్ లేక ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. మర్రిపాడులో వివిధ పనుల నిమిత్తం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఇక్కడ నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లే వారు కూడా ఎక్కువగానే ఉంటారు. వీరంతా బస్సుల కోసం వేచి చూడను షెల్టర్ లేకపోవడంతో చెట్లక్రింద, అంగళ్ల ముందు నిలబడాల్సి వస్తుంది. వర్షాకాలంలో ప్రజలు నిలువ నీడలేక అల్లాడి పోతుంటారు. ప్రజా ప్రతినిధులకు ఈ విషయం పట్టదా?

## ఉత్తమ ఉపాధ్యాయినికి సన్మానం

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గూడూరు డిఆర్‌డబ్ల్యు కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ మెహర్మణిని ఇటీవల కాలేజిలోని అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమానికి పారిశ్రామికవేత్త అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డి అధ్యక్షత వహించారు. గూడూరు ఆర్డీఓ బి. రామారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వర్ధనమ్మ, డాక్టర్ సిఆర్. రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. *

# పోస్టల్‌శాఖ పరమ అధ్వాన్నం

జిల్లాలో పోస్టల్ శాఖ పని తీరు పరమ అధ్వాన్నంగా వుందని 23వతేది హైదరాబాద్‌లో పోస్టమాస్టర్ జనరల్, ఏర్పాటు చేసిన ఎమ్పీల సమావేశంలో నెల్లూరు ఎమ్పీ శ్రీమతి పనబాక లక్ష్మి ధ్వజమెత్తారు. పోస్టల్ శాఖలో జవాబుదారీ తనం లేకుండా పోయిందని, ప్రజా ప్రతినిధులు వివరణ అడిగినా, జవాబు చెప్పేవారులేరని వివరించారామె. మూడువేల మంది జనాభా వున్న గ్రామాల్లో పోస్టాఫీసులు ఏర్పాటు చేయలని వున్నా, అంతకన్నా ఎక్కువ జనాభా వున్న గ్రామాల్లో సైతం వీటిని ఏర్పాటు చేయక పోవడంలోని అంతర్యం ఏమిటన్నారు. ప్రతి మూడు నెలల కొకసారి ప్రజలతో పోస్టమాస్టర్లు ఒక సమావేశం ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న సలహాను యిచ్చారామె. జిల్లాలో ఇటీవల జరిగిన బ్రాంచ్ పోస్టమాస్టర్ల నియామకంలో అవకతవకలు జరిగినందున వాటిని విచారించాలని, అల్లూరులో శిథిలావస్థలో వున్న పోస్టాఫీసు స్థానంలో కొత్తగా పోస్టాఫీసు నిర్మించాలని ఎమ్పీ, పోస్టమాష్టర్ జనరల్ దృష్టికి తీసుకెళ్లారు.

## తడ రోడ్లు అధ్వాన్నం

తడ గ్రామం వద్ద జాతీయ రహదారి బాగా దెబ్బతిని పోయింది. గుంటా, మిట్టలతో దెబ్బతిని పోయిన ఈ రోడ్డుపై వాహనాల్లో ప్రయాణించే వారి వళ్లు హూనమై పోతుంది. తడ నుంచి రెండు కిలోమీటర్లకు పైగా రోడ్డు ఇటువంటి దుస్థితిలో వుంది. గత వారంలో కురిసిన స్వల్ప వర్షానికే ఈ రోడ్డుపై వాహనాలు కదలలేక ట్రాఫిక్ స్తంభించి పోయింది. వర్షాలు మొదలవ్వక మునుపే ఈ రోడ్డు రిపేరు చేయించకపోతే వర్షాకాలంలో, ఐదవ నంబరు జాతీయ రహదారిలో రవాణా స్తంభించి పోయే ప్రమాదముంది.

## పెద్దల ప్రేమ - పేదలపై ద్వేషం!

వెంకటగిరిలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం అవకతవకగాజరుగుతూంది.


**జిల్లావార్తలు**

చిన్నా, చితక వ్యాపారాలు చేసుకొనే సామాన్యుల కట్టడాలను మాత్రం అధికారులు నిర్దాక్షిణ్యంగా పడగొట్టేస్తున్నారు. పెద్దల ఆస్తుల దగ్గరకు వచ్చేసరికి పైపైన గోకి వదిలేస్తున్నారు. ఆక్రమణలు తొలగించిన ప్రాంతంలో రోడ్లను విస్తరించే కార్యక్రమం వెంటనే చేపట్టకపోతే - ఆక్రమణలు మళ్లీ పునరావృత మవుతాయి.

## వెంకటగిరిలో మొక్కలు నాటిన రాజేంద్ర

క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో మొక్కలు నాటే ఓపిక వెంకటగిరి ఎమ్మెల్యే

తొరవ 8వ పేజీలో



రాచుపల్లి నారాయణరెడ్డిగారు

జననం: 5-8-1935 మరణం:21.9.1998

# అశ్రుతర్పణం

మా అభివృద్ధికి కారకులు

**రాచుపల్లి నారాయణరెడ్డి గారు, B.E**

రిటైర్డ్ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్, నెల్లూరు

21.9.98 తేది సోమవారం స్వర్గస్థులైనారు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాము.

**ఉత్తరక్రియలు**

**1.10.98 తేది గురువారం**

నెల్లూరు, 16/1196, కస్తూరిదేవినగర్ నందలి మా స్వగృహమున జరుగును. కావున తెలియజేయడమైనది.

భార్య: సౌదామిని

కుమారుడు - కోడలు

రాచుపల్లి రాజశేఖర్‌రెడ్డి - గీత

కుమార్తెలు - అల్లుళ్లు

రేణుక - దొగ్గల కోటేశ్వరరెడ్డి : : శారద - గూడూరు రామశేషారెడ్డి

మంజరి - తూమాటి మల్లారెడ్డి

మనుమలు - మనుమరాళ్ళు

# నెల్లూరు ముచ్చట్లు

వీక్షకుడు

## చంద్రమోహన్‌రెడ్డి

ఐదు శాఖల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 22తేది నెల్లూరు వచ్చారు. ఎప్పుడు తిరిగి వెళ్లేది తెలియదు.

## కిరోసిన్ గందరగోళం

నెల్లూరు టౌన్‌లో రేషన్ షాపుల ద్వారా కిరోసిన్ పంపకం విధానంలో మళ్లీ మార్పు చేశారు. రెవిన్యూ అధికారులు హాకర్లకు డీలర్లకు బదులుగా, వీధుల్లో బండ్లమీద కిరోసిన్ అమ్ముకునే హాకర్ను లేదా కన్వర్షన్ డీలర్ల నుంచి 80శాతం వినియోగదారులు కిరోసిన్ తెచ్చుకోవలసి వుంటుంది కొత్త పద్ధతి ప్రకారం. ఈ హాకర్ను ఎవరో, ఎక్కడుంటారో, ఏ హాకర్‌కు ఏఏ ప్రాంతం కార్డులు కేటాయించారో జనం తెల్సుకొనే సరికే నెల గడిచి పోవడం ఖాయం. కిరోసిన్ పంపకంలో ఎందుకింత గందర గోళం? అధికారుల బుర్రలో పురుగు తొల్చినప్పుడల్లా ఒక్కొక్క కొత్త మార్పు చేస్తుంటే జనం ఎంత కష్టం ఎదుర్కోవాలో ఒక్కరైనా ఆలోచిస్తున్నారా? జాయింట్ కలెక్టర్ గారు రేషన్ పంపిణీపై దృష్టిపెట్టి లోపాలు సవరించడం అవసరం.

## వివేకా ఆధ్వర్యంలో ఆపరేషన్ డిమోలిషన్

నెల్లూరు టౌన్‌లో అక్రమ కట్టడాల కూల్చివేతకు మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానందరెడ్డి తానే స్వయంగా నడుంకట్టాడు. టౌన్ ప్లానింగ్ అధికార్లు లంచాలు తిని నడిరోడ్లో భవనం కడుతున్నా కళ్లు మూసుకొంటుండడంతో టౌన్‌లో ప్లానింగ్ అన్నదే లేకుండా పోతూంది. అధికార్లకు చెప్పి చెప్పి విసుగు పుట్టిందేమో - తానే పార, గడ్డపార పట్టుకొని అక్రమ కట్టడాలను కూలగొట్టిస్తున్నాడు. పొగతోటలో ఒకటి, దాని ప్రక్కనే గాంధీ నగర్‌లో మరొకటి - రెండు భవనాలపై ఛైర్మన్ గడ్డపార పడింది. ఇళ్లు కట్టుకొనే వారు వీధుల కడ్డంగా రాళ్లు, ఇసుక గుట్టలు పోస్తే సహించమని; వాటన్నింటినీ మునిసిపాలిటి స్వాధీనం చేసుకొంటుందని హెచ్చరించారు. కాని ఛైర్మన్ బెదిరింపులకు భయపడే వారు ఎవరూ లేరన్నది వేరే సంగతి కాని - ఛైర్మన్ స్వయంగా పూనుకొనే వరకు అక్రమ కట్టడాల నిర్మాణాన్ని అనుమతించిన టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై చర్య తీసుకొనే వారెవరూ లేరా?

## పొల్యూషన్‌కు గడువు

కార్లు, లారీలు, పొల్యూషన్ క్లియరెన్స్ సర్టిఫికేట్లు తీసుకోవడానికి గడువు సెప్టెంబరు 30తేది వరకు పొడిగించారు.

## డాక్టర్ అనిల్ శిక్షణ

- డయాబెటిక్ వైద్యంలో ఎప్పటికప్పుడు నూతన ప్రక్రియలు నేర్చుకోవడానికి తహతహ లాడే ఔత్సాహిక డాక్టరు - బి. అనిల్ కుమార్‌రెడ్డి తాజాగా ఇంగ్లండు వెళ్లి అధునాతన శిక్షణ పొంది వచ్చారు. డయాబెటిస్‌పై పాఠ్య పుస్తకం వ్రాసిన ప్రసిద్ధ శాస్త్రవేత్త ప్రొఫెసర్ పీటర్ జె. వాట్‌కిన్స్ దగ్గర శిక్షణ పొందారాయన. ఆ తర్వాత స్పెయిన్‌లో జరిగిన ఐరోపా డయాబెటిక్స్ సదస్సులో పాల్గొని, ఇండియాకు తిరిగి వచ్చారు. అనిల్‌కు మా అభినందనలు.

## ముఖర్జి ఆస్పత్రి

నెల్లూరు డాక్టర్ రామచంద్రారెడ్డి ఆస్పత్రి ప్రక్కన పోలియో వైద్యంలో

కొరవ 7వ పేజీలో

## సణుగుడు

2వ పేజీ కొరవ

ఒకటి. నేతల వెధవ చేష్టలను ఉత్తమ పురుష కార్యాలుగా చిత్రిస్తే మాకు బోలెడన్ని ప్రశంసలు లభిస్తాయి; కాని అవి చదవడానికి పాఠకులే వుండరు. అందువల్ల లక్ష్మయ్య నాయుడు వంటి వారి నుంచి తిట్లు తినడానికి మేమెప్పుడూ సిద్ధం; అందుకే మాత్రం బాధ లేదు!

***

రాజకీయనేతలే కాదు - గతవారం పత్రిక చదివిన డాక్టర్లూ జమీన్‌రైతుపై దూషణల వర్షం కురిపిస్తున్నారు. ఇంతంత పెద్ద చదువులు చదివిన మా మీద అంతంత చిన్న చిన్న మాటలతో, చిన్నతనం ఆపాదిస్తూ వ్యాఖ్యలు చేస్తారా అని మండి పడుతున్నారు. ఇటువంటి విమర్శలకు ప్రతి స్పందించవలసిన ఐఎంఎ మాత్రం దొంగకు తేలుకుట్టినట్లు గమ్మునుండి పోయింది. లేని మెడికల్ డిగ్రీలు వున్నట్లు వ్రాసుకొని రోగులను దగా చేస్తున్న వారిపైన కూడా ఐఎంఎ ఎటువంటి వ్యాఖ్యలూ చేయలేదు. అట్లా జరగడం లేదని చెప్పడం వీలుకాని విషయం; అట్లా జరుగుతున్న సంగతులపై విచారణ, గిచారణ అని మాట్లాడితే డాక్టర్లు తమ తాటవలి చేస్తారు. ఎందుకొచ్చిన గొడవ, అనేది వాళ్లకి (ఐఎంఎకి) అనవసరం. వాళ్లకి, ఇంటికి సుఖం అనుకొంటున్నారు వారు.

కాని అది చదివిన పాఠకులు మాత్రం చాలా సంతోషపడ్డారు. చాలా మంది మా వద్దకు వచ్చి, తమ తమ డాక్టర్లతో తాము అనుభవించిన శారీరక బాధ, మానసిక క్లేశ వివరించి వెళ్తున్నారు. ఆ కథలు వింటుంటే కడుపు మండి పోతున్నది; డాక్టర్ల ప్రవర్తన పట్ల రోత కలుగుతూంది; సేవత్వం అనే పదం ఆయా డాక్టర్ల హేయమైన తీరును వర్ణించడానికి చాలడమ్లేకున్నది. అధమాధమ స్థితిలో అథరు అందుకు దిగిపోయారు కొందరు డాక్టర్లు. డబ్బు మీద యావ వారిలో మానవత్వాన్ని మృగ్యం చేసేస్తున్నది; దానవత్వాన్ని ప్రకోపింప జేస్తున్నది. రోగుల బాధలో తమ సుఖం వెతుక్కొనే వికృత మనస్తత్వం ప్రబలు తున్నది. ఇటువంటి డాక్టర్లను గుర్తించి, సాంఘికంగా వెలివేయగల్గితే ఎంత బాగుంటుందో!

నెల్లూరులో కనీసం 10 మంది లేడీ డాక్టర్లు గైనకాలజీ చదవకుండానే గైనకాలజిస్టులుగా చలామణీ అవుతున్నట్లు వినికిడి. ఇతర స్పెషాలిటీస్‌లోనూ ఇటువంటి దగాకోరులున్నారు. వినియోగదారుల సంఘం ఏదైనా ఒకటి పూనుకొని, వీరి నిజ స్వరూపం బట్టబయలు చేయడం అవసరం.

Phone: 323012

TEJA MOTORS

DEALERS : DAEWOO MOTORS

Presents The Big Small Car

DAEWOO MOTORS Matiz DAEWOO MOTORS




SMALL ON PRICE & FUEL
BUT BIG ON SPACE, POWER, BEAUTY, PERFORMANCE

For Information, Bookings Contact
91, WOOD COMPLEX, NELLORE - 524 004

Vijayadasami Offer

CIELO READY DELIVERY
Surprisingly at Low Price

Any Old Car Exchange Offer

దసరా మరియు దీపావళి శుభాకాంక్షలతో

DC Designer's COLLECTION

నీలిమ టవర్స్, ఆర్.ఆర్. స్ట్రీట్, నెల్లూరు

మగవారికి మరియు పిల్లలకు కావలసిన అన్ని కంపెనీల రెడీమేడ్ వస్త్రములు అతి తక్కువ ధరలలో లభించు ఏకైక షోరూమ్.

ఒక జీన్స్ కొన్నవారికి మరొక జీన్స్ ఉచితం

ప్రతి కొనుగోలుపై 5-15% వరకు డిస్కౌంట్

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు

విజయదశమి శుభాకాంక్షలు



Nirma's ®
READYMADE GARMENTS

14/203, 2వ అంతస్తు, ఆనంవారివీధి, నెల్లూరు . 1

టెరికాటన్ షర్ట్ మరియు టెరికాటన్ ప్యాంట్ కేవలం రూ.250/-లకే

విజయదశమి శుభాకాంక్షలు

మా ఈ అభివృద్ధికి కారకులైన మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు హార్దిక విజయదశమి శుభాకాంక్షలు

OUR SPECIALITIES
❋ We undertake 1st, 2nd & 3rd Free Services for Maruti Vehicles
❋ Computerised Monitor Alignment and Wheel Balancing for all Types of Vehicles.
❋ Servicing with High Pressure Imported Shampoo Washing Maching and Vacuum Cleaner.

అన్ని మోటారు వాహనములకు డూప్లికేట్ ఎలక్ట్రానిక్ ఇన్‌స్టెంట్ కీ తయారుచేసి ఇవ్వబడును

పెట్రోలు మరియు డీజెల్ వాహనములకు పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికేట్ ఇవ్వబడును

MARUTI AUTHORISED SERVICE STATION
MARUTI MOTORS
BORN TO SERVE

MARUTI

మీ మోహన్‌రెడ్డి మరియు శివన్

16/1051, Pogathota, Nellore-1, Ph: (O) 328522 (R) 322076

# స్నేహబంధం ఎంతో మధురమని చెప్పే - స్నేహితులు

**చిత్రసమీక్ష**

**గుడ్డులూరు గోపాలరావు**

స్నేహానికన్నా మిన్న అయింది లోకాన వేరేది లేదు. ప్రతి వ్యక్తి జీవితంలోనూ స్నేహానికున్న ప్రాధాన్యత ఎంతో గొప్పది. అలాంటి స్నేహ ధర్మాన్ని ఇతి వృత్తంగా చేసుకొని పోసాని కృష్ణమురళి వ్రాసిన కథను, ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో బద్వేలు శ్రీనివాసులురెడ్డి "స్నేహితులు" చిత్రంగా నిర్మించారు. ఇద్దరు హీరోలు, ఇద్దరు హీరోయిన్ల మీద ఈ చిత్రం నడుస్తుంది.

కుటుంబ కథా చిత్రాలను, ప్రేమ కథా చిత్రాలను విజయవంతంగా రూపొందించగల ముత్యాల సుబ్బయ్య ఈ చిత్రాన్ని కూడా ఆద్యంతమూ పట్టుగా తీర్చిదిద్దాడు. ఇద్దరు ప్రాణస్నేహితులు మనస్పర్ధలతో అతలాకుతలం కావడానికి గల కారణాన్ని చక్కగా చూపాడు. తమ స్నేహం చెడిపోకుండా, తమ స్నేహ బంధం విడిపోకుండా నిలుపుకునేందుకు ఇద్దరిలో ఒక స్నేహితుడు చేసిన ప్రయత్నాలు, స్నేహం పట్ల చూపిన ఆప్యాయతలు, సన్నివేశాల రూపంలో చక్కగా చూపాడు. ముత్యాల సుబ్బయ్య భావతరంగాలు ప్రతి అంశంలోనూ చక్కగా రాణించాయి. పోసాని కృష్ణమురళి వ్రాసిన మాటలు సన్నివేశాల తీరును బాగా బలపరిచాయి. కోటి సంగీత స్వరాలు వినసొంపుగా వున్నాయి.

"పూచే పువ్వు ... ఎన్నో ఘుమ ఘుమలు", "ఎన్నెన్నో కలలు కన్నాయి కన్నెకళ్లు" ఈ పాటలు వినతగినవి. ఈ పాటలతో మిళితమైన నాట్యాల దృశ్యాలను జలపాతాల సౌందర్యంలో, ఇతర ప్రకృతి రామణీయకత నేపథ్యంలో సెల్వరాజ్ కెమెరా చిత్రీకరించిన విధానం కమనీయం. సెల్వరాజ్ ఫోటోగ్రఫీని ప్రశంసించక తప్పదు.

ఆనంద్ (ఆనంద్), మురళీకృష్ణలు (నవీన్) ప్రాణస్నేహితులు. ఆనంద్ వివాహం ఒక పల్లెటూరులో వున్న మహలక్ష్మితో(రాశి) నిశ్చయమవు తుంది. రాశిని పెళ్లాడేందుకు ఆనంద్ పల్లెటూరు చేరుకుంటాడు. అతనితో పాటు మురళీకృష్ణ ఇతర మిత్రులు ఆ ఊరు పోతారు. పెళ్లి ఇంట్లో మురళీకృష్ణ, మహలక్ష్మిని చూస్తాడు. ఆమె ఆనంద్‌కు కాబోయే భార్య అని తెలియక, అతను ఆమె అందాన్ని చూచి ప్రేమిస్తాడు. ఆమెను తాను పెళ్లాడదలచా నంటూ మురళీకృష్ణ ఒక జాబు వ్రాసి మహలక్ష్మికి పంపుతాడు. ఆ తర్వాత అతనికి తెలుస్తుంది. మహలక్ష్మి, ఆనంద్‌కు కాబోయే భార్య అని, తన పొరపాటుకు, తొందర పాటుకు మురళీకృష్ణ బాధపడుతాడు.

మురళీకృష్ణ, మహలక్ష్మికి వ్రాసిన జాబు విషయం పెళ్లి తర్వాత ఆనంద్‌కు తెలుస్తుంది. మురళీకృష్ణ, మహలక్ష్మి ముందుగానే ప్రేమికులైనట్లు ఆనంద్ నిర్ణయించుకుంటాడు. అతనిలో ని స్నేహబంధంలో విషబీజం చోటు చేసుకుంటుంది.

మురళీకృష్ణ, శిరీష (సాక్షి శివానంద్)

అనే అమ్మాయిని ప్రేమిస్తాడు. వారి పెళ్లికి శిరీష తండ్రి అంజనప్ప (ఆహుతిప్రసాద్) అంగీకరించడు. మురళీకృష్ణ, శిరీషతో పారిపోయేందుకు ప్రయత్నిస్తాడు. అంజనప్ప మనుషులు అతన్ని వెంటాడుతారు. అతను ఒక ఇంట్లోని పడకగదిలో దాక్కుంటాడు. అది ఆనంద్ పడకగది. తన పడకగదిలో మురళీకృష్ణను చూచిన ఆనంద్, మురళీకృష్ణకు మహలక్ష్మికి అక్రమ సంబంధం వుందని ధృవీకరించు కొంటాడు. ఆనంద్, మహలక్ష్మిని హింసించటం ప్రారంభిస్తాడు. ఆనంద్ పెట్టే హింసను భరించలేక మహలక్ష్మి అతను కట్టిన తాళిని తెంచి అతని ముఖానకొట్టుంది. అనాథగా నిలిచిన మహలక్ష్మిని మురళీకృష్ణ ఆదరించ దలుస్తాడు. "నీకు ఇష్టమైతే నేను నిన్ను పెళ్లి చేసుకొంటాను, లేదా - నీకు స్నేహితునిగా వుంటాను"- అని మురళీకృష్ణ మహలక్ష్మికి చెప్తాడు. మురళీకృష్ణ వెనకాల మౌనంగా మహలక్ష్మి నడిచిపోతుంది. *

## అక్కినేని

9వ పేజీ తరువాయి

పెళ్లో రెండొందల మంది ఉంటారు. వాళ్లకు భోజనాలు, ఇతర ఏర్పాట్లు చూస్తుండడ మంటే రోజూ పెళ్లి చేసినట్లుంది. ప్రతి విషయంలోనూ నిర్మాతకి టెన్షన్. సుమన్ హీరోగా తీస్తున్న 'పెద్దమనుషులు' చిత్రంలో వానపాట చిత్రీకరణకు రోజుకు లక్షన్నర ఖర్చుపెట్టినట్లు రామానాయుడు వివరించారు. రామానాయుడే సినిమా తీయడం కష్టమని ప్రకటిస్తే ఇక చిన్నా, చితక నిర్మాతల సంగతేమిటి?

## సినిమా

9వ పేజీ తరువాయి

కొంటున్నారు. డిటిఎస్‌లో రీ - రికార్డింగ్ చేసిన టైటానిక్, మాస్టర్, జీన్స్, చూడాలని వుంది చిత్రాలు విజయవంతం కావడంతో ఈ పద్ధతివైపు మొగ్గు చూపుతున్నారు. థియేటర్లు తక్కువగా ఉండడం వల్ల ఈ సిస్టం వల్ల చేకూరే ప్రయోజనాన్ని ప్రేక్షకులు ఆస్వాదించ లేకపోతున్నారనే విషయం నిర్మాతలు గమనించలేక పోతున్నారు. *

## నెల్లూరుసంగతులు

4వ పేజీ తరువాయి

ముఖ్య అతిథిగా విచ్చేసి ... నేను సామాన్య కుటుంబంలో పుట్టినవాడ్ని, సామాన్యుల కష్టాలు నాకు బాగా తెలుసు ఈ వర్గీయులకు న్యాయం చేయుట నిరంతరం కృషిస్తాను. రాత్రనక, పగలనక డ్యూటీలు చేసే పోలీసుల కష్టాన్ని ప్రజలు కూడా గుర్తించాలని ఎస్పీ కోరారు. సన్మానాలు ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయన్నారు. చుండూరి చిట్ ఫండ్స్ ఛైర్మన్ ... మధుసూధనరావు, బాలాజీ లాకర్స్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ బి. పార్థసారథి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. సమావేశంలో 50 మంది విద్యార్థులు, 20 మంది టీచర్లు, 10 మంది పోలీసులను ఎస్పీ సన్మానించారు. ఆర్యవైశ్య సేవా సమితి అధ్యక్షుడు వై.వి. శేషయ్య, గాదరెడ్డి గోపాల్, చీదెళ్ల వెంకటేశ్వర్లు వేదిక నలంకరించారు. కార్యక్రమానికి సి. నారాయణరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. *


**ఇల్లు అద్దెకు**

నెల్లూరు, ఆర్.పి. కాలని (పద్మావతి సెంటర్, రాజేశ్వరి గుడి మధ్య) డోరు నం. 25-1-560 క్రింద, పైన 45 అంకణాల కట్టుబడి మొత్తంగా లేక విడివిడిగా అధునాతన సౌకర్యములతో కారు పార్కింగు కూడ కలదు. పెద్దాసుపత్రి ఎదురు వీధి, పోలీస్ కాలనీ 25-II-883-1లో సంప్రదించండి.

**ఫోన్ నం. 322900**




**బలాది లేహ్యం**

నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్‌ప్రెషర్ మొదలగు వ్యాధులపై పనిచేయును. జీర్ణశక్తి, రక్తపుష్టి, బలము, ఉత్సాహమును కలిగించును. 200 గ్రాముల సీసా రూ.66లు. **మారుతి దంత చూర్ణం** దంతములు కదులుట, చిగురు వాపు, నొప్పులను నివారించును 30 గ్రాములు రూ.12లు మాత్రమే.

**జనార్దన ఆయుర్వేద ఫార్మశీ**

4/607, ఉస్మాన్‌సాహెబ్‌పేట

నెల్లూరు 524 002




# ``నాకు ఇవ్వండి ఒక్క కారణం నిరంతరాయమైన గ్యాస్ సరఫరా కోసం నేను మిమ్మల్ని ఎందుకు నమ్మాలి?''



``చాలా గ్యాస్ కంపెనీలు చేస్తాయి
పెద్ద పెద్ద వాగ్దానాలు – మీరు మాత్రం
వేరే ఎలా అంటారు?''

## మేము ప్రత్యేకంగానే ఉంటాం,

ఎందుకంటే:

1. నిజంగా మేము విశ్వశ్రేణికి చెందినవాళ్ళం. మేము ఎస్.హెచ్.వి ఎనర్జీ గ్రూప్‌కి చెందినవాళ్ళం. ఇది ప్రపంచము యొక్క అగ్రశ్రేణి ఎల్‌పిజి కంపెనీ!
2. ప్రపంచమంతటా 35 దేశాలలోని ప్రజలు మా గ్యాస్‌తో వంట చేసుకుంటున్నారు.
3. ఈ వ్యాపారంలో మేము 100 సంవత్సరాలకు పైగా సుస్థిరంగా ఉన్నాము .. మాకు ఎంతో అపారమైన అనుభవం ఉంది!
4. ప్రతిష్టాత్మకమైన క్రిసిల్ నెం.1 రేటింగ్ మా యొక్క మౌలిక సదుపాయాల కొరకు మాకు ఇవ్వబడింది. నిరంతరాయమైన ఎల్‌పిజి సరఫరాను, మీకు నిశ్చయంగా సమకూర్చడానికై రూ.2000 కోట్లు మేము పెట్టుబడి పెట్టాము.

3 కోట్లకు పైగా
తృప్తి చెందిన వినియోగదారులు
విశ్వవ్యాప్తంగా

## మేము మీకు ఇస్తాం 4 :

1. మేము ఎస్‌హెచ్‌వి ఎనర్జీ గ్రూప్ యొక్క సభ్యులం... అది ప్రపంచము యొక్క అగ్రశ్రేణి ఎల్‌పిజి కంపెనీ!
2. ప్రపంచమంతటా 35 దేశాలలోని ప్రజలు మా యొక్క విశ్వసనీయమైన మరియు సత్వరమైన సేవను అనుభవిస్తున్నారు.
3. ఈ వ్యాపారంలో మేము 100 సంవత్సరాలకు పైగా సుస్థిరంగా ఉన్నాము .. మాకు ఎంతో అపారమైన అనుభవం వుంది!
4. ప్రతిష్టాత్మకమైన క్రిసిల్ నెం.1 రేటింగ్ మా యొక్క శక్తివంతమైన మౌలలిక సదుపాయాల కొరకు మాకు ఇవ్వబడినది.

మేమిక్కడ కలకాలం ఉండబోతున్నాము.
మేము రూ.2000 కోట్లు పెట్టుబడి
పెట్టాము .. నిరంతరాయమైన గ్యాస్
సరఫరా కోసం.

నెం.1
క్రిసిల్ రేటింగ్



## శ్రీ గ్యాస్ ఏజన్సీ

మొదటి అంతస్తు, నారాయణ కాంప్లెక్స్
కె.వి.ఆర్. పెట్రోల్ బంక్ ఎదురుగా, నెల్లూరు.3, ఫోన్: 333000

**బుచ్చిరెడ్డిపాళెం బ్రాంచి:**
శ్రీ గ్యాస్ ఏజన్సీ, ఆర్యభవన్ హోటల్, మెయిన్‌రోడ్డు, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరుజిల్లా

**పొదలకూరు బ్రాంచి:** శ్రీనివాస గ్యాస్ ఏజన్సీ, మెయిన్‌రోడ్డు, పొదలకూరు నందు అక్టోబరు 1వ తేదిన ప్రారంభించ బడుచున్నదని తెలియజేస్తున్నాము.

ప్రపంచమంతా కోరుకునేది

**SUPER Gas**

## మీకు మా అవసరమున్నప్పుడు మేము అక్కడ ఉంటాము.

## సింహపురి ఆడపడచులకు విజయదశమి శుభాకాంక్షలు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Aruna Graphics, Nellore